పట్వారీ వ్యవస్థతో ఆగమే..

కాంగ్రెస్ గెలిస్తే ధరణి తీసేస్తామంటున్నారు. రైతులకు అయితే ధరణి ఉండాలి కాంగ్రెస్ పోవాలి. పాత పీతోపో పద్ధతి చేస్తే రైతులు మళ్లీ ఆఫీసులో చుట్టూ తిరిగి వాళ్ల అడిగినంత డబ్బు చేతిలో పెట్టి పని చేసుకోవాల్సిన పరిస్థితి వస్తది. ప్రజలు రైతులు ఇబ్బంది పడద్దని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే గంటలో రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని వెంటనే ఈ-పాసుబుక్‌ను తీసుకుంటున్నాం. ఇంత మంచిగా పని జరుగుతుంటే ఇప్పుడు కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తాం అని రైతులను ముంచే మాటలు మాట్లాడుతున్నారు. రైతులకు వ్యవసాయానికి మంచి చేసే వాళ్లు కావాలని ముంచే వాళ్లు ఎందుకు. రైతుల కంటే కాంగ్రెస్ వాళ్లకు అధికారం మీద ప్రేమ ఎక్కువైంది. పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని కాంగ్రెస్ విశ్వ ప్రయత్నం చేస్తుంది. పట్వారీ వ్యవస్థ వల్ల రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లో రైతులు చూశారు. మళ్లీ అలాంటి గోస రైతులకు ఉండకూడదని కేసీఆర్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చారు. రైతులకు మంచి చేసే కేసీఆర్ ప్రభుత్వానికి రైతులమంతా అండగా ఉంటాం.

-వెంకటేశ్వర్ రెడ్డి, రైతు, జానంపేట, శ్రీరంగాపూర్ మండలం

రైతుల మధ్య గొడవలు పెరుగుతాయి

సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూముల పంపకాలు జరుగుతున్నాయి. అన్నదమ్ములు కానీ, ఇతర రైతులు ఎవరైనా తమకు వారసత్వం, లేదా విక్రయం ద్వారా కొన్న భూములను ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా మీసేవకు వెళ్లి వారి పేర్ల మీద స్లాట్ బుక్ చేసుకొని కేవలం ప్రభుత్వ చలానాతో రిజిస్ట్రేషన్ను చేసుకుంటున్నారు. అంతకు ముందు కుటుంబ సభ్యుల మధ్య భూముల పంచాయితీ వస్తే సమస్య పరిష్కారం కోసం పెద్ద మనుషులతోపాటు, సర్వేయర్లు, అధికారులు, ఇలా అందరిని అశ్రయించి చాలా ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు అలా కాకుండా ధరణితో భూముల సమస్యలను చాలా సులభంగా పరిష్కరిస్తున్నారు. ధరణి పోర్టల్‌లో చాలా లొసుగులు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని ఎత్తి వేస్తామని చెప్పడం చూస్తుంటే గ్రామాల్లో మళ్లీ భూ పంచాయితీలు పెరిగేలా కనిపిస్తున్నాయి. ఈ గొడవలను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు రైతుల భూములను కబ్జా చేయాలని చూస్తున్నట్లు అర్థమవుతున్నది.

-బండి వెంకట్‌రెడ్డి, పామిరెడ్డిపల్లి గ్రామం, అమరచింత మండలం

భూ సమస్యలు తొలగిపోయాయి

గతంలో గ్రామాల్లో భూ సమస్యలు చాలా ఉండేవి. వీఆర్‌వో వ్యవస్థలో ఒకరి భూమి ఒకరిపై ఉండడం, పేర్లు సరిగా లేకపోవడం తదితర భూ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడేవారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ రైతుల సమస్యకు చెక్ పెట్టేందుకు ధరణిని తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది. ధరణితో భూ సమస్యలు తొలగిపోయాయి. రైతు ఆధార్‌తో కూడిన వివరాలు ధరణిలో ఉండడం వల్ల రైతు వేలిముద్ర పెడితే తప్ప.. ఆ భూమి వేరొకరి పేరుమీదికి మారదు. ధరణి ఉంటేనే రైతు గోస తప్పుతుంది. కాంగ్రెస్ నాయకులు తెల్లక మాట్లాడుతున్నారు. ఏరోజైనా వ్యవసాయం చేసిన మొహమైతే ధరణి గురించి తెలుస్తుండే. కానీ సీఎం కేసీఆర్‌కు వ్యవసాయం తెలుసు కాబట్టే రైతులకు ఇబ్బందులు ఉండకూడదనే ధరణిని తీసుకొచ్చారు. కాంగ్రెస్ నాయకులకు రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతవుతాయి. రైతుల బాగుకోరే సీఎం కేసీఆర్‌కే మా ఓటు వేసి గెలిపించుకుంటాం.

-వడ్డెమాన్ రామకృష్ణ, రైతు, కొప్పనూరు, చిన్నంబావి మండలం

దళారీలు పుట్టుకొస్తరు.

ఏ భూమి యాడ వుంది.. ఎవ్వరికీ ఎంత భూమి ఉంది.. మొత్తం భూముల లెక్కలన్నీ ఇట్టె తెలిసిపోయేటట్ల ధరణిని మంచిగ తెచ్చిండ్రు. ధరణి రాకముందు భూమి గురించి ఎం పనిపెట్టుకున్నా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి సచ్చేటోళ్లం. రాత్రికి రాత్రి ఒకళ్ల నుంచి ఇంకొక్కళ్ల పేరుమీదికి భూమి మారేది. ఎవ్వరు పైసిస్తే వాళ్ల పనులు చేసేటోళ్లు ఆఫీసర్లు. భూముల సమస్యలతోటి ఎంతోమంది రైతులు శానా ఇబ్బందులు పడుతుండ్రి. ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. సీఎం కేసీఆర్ సారు ధరణిని తెచ్చినంక మనం ఎక్కడ ఉన్నా మన భూమి ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. ఎవ్వరికీ పడితే వాళ్లకి భూమి మార్చుకుండా అయ్యింది. మోసాలు చేయకుండా చేసింది. ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ నిమిషాల్లోనే అయిపోతుంది. అర్ధగంటల పట్టా కాగితాలు చేతుల పెడుతున్నారు. ఆఫీసర్లు కూడా శానా మంచిగ పనిచేస్తున్నారు. అప్పట్ల నెలలు నెలలు తిరిగినా పనులు చేసేటోళ్లు కాదు. ఇప్పుడేమో ఒకరోజు స్లాట్ బుక్ చేసుకుంటే మరుసటి రోజు పని అయిపోతుంది. భూమి అమ్మాలన్నా.. కొనాలన్నా.. ఎం సమస్యలేకుండా పని జరుగు తుంది. ఆఫీసు చుట్టూ తిరిగే పనికూడా లేకుండానే పని పూరైతుంది. గతంలో ఊరై సర్పంచ్, ఓ పైరవీకారు, పట్వారీ, ఇంకా ఆఫీసర్ల చుట్టూ తిరిగి, పైసిల్చి టైమ్ వేస్ట్ చేసుకునేది. ఇప్పుడెవ్వరితో పనిలేకుండా ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకొని గంటలో పని చేసుకో ని బయటికి రావొచ్చు. ఇదం తా ధరణి వచ్చినందుకే ఈజీగా అయి తుంది. ధరణి వల్లనే భూములు కూడా భద్రంగా ఉంటున్నాయి. ధర ణిని గిట్ట తీస్తే మళ్లీ పాతరోజులు వచ్చి దళారీలు వస్తారు. మళ్ల చెప్పులరగనింకె ఆఫీసుల చుట్టూ తిరగాలె. మళ్లీ భూ సమస్యలు మొదలైతాయి. ధరణి వచ్చినంక ఆఫీసుల చుట్టూ, అధికారుల చు ట్టూ తిరగకుండా చేసింది. కాంగ్రె స్సోళ్లకి ఓటేస్తే ధరణి రద్దు చేసి రైతులను ఆగం చేస్తారు. ధరణి ఉండాలంటే కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ సారునే గెలిపించాలి.

- హరిజన్ నాగమ్మ, ఆరెపల్లి, ఆత్మకూరు

ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

మోసం చేయడానికే కాంగ్రెస్ కుట్రలు

ధరణి తీసివేసి రైతులను మోసం చేయడానికే కాంగ్రెస్ కుట్రలు పన్నుతుం ది. కాంగ్రెస్‌ళ్ల అధికారం లోకి వస్తే ధరణి పోర్టల్‌ను తీసివేస్తా మంటున్నా రు. ధరణి తీయడం వల్ల భూ కబ్జాలు పెరిపోతా యి.ప్రజలు రైతులు ఇబ్బంది పడద్దని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొ చ్చారు. మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే గంటలో రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని వెంటనే ఈ-పాసుబుక్‌ను తీసుకుం టున్నాం. ఇంత మంచిగా పని జరుగుతుంటే ఇప్పుడు కాంగ్రెస్ వచ్చి ధరణి తీసేస్తాం అని రైతులను ముంచే మాటలు మాట్లాడుతున్నా రు.ధరణితో మాభూముల వివరాలు మా ఖాతాలో భద్రంగా ఉన్నాయి. ఇన్ని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కాంగ్రెస్ కుట్ర పూరితంగా చర్యలు చేపడుతున్నది. ధరణి పోర్టల్‌ను తీసువేసి రైతుల మధ్య ఘర్షణలను పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. కాంగ్రెస్ నేతలకు తగిన బుద్ధి చెప్పాలంటే గ్రామాల్లోకి వారిని రానివ్వద్దు.

-చావల రామకృష్ణారెడ్డి, రైతు, పాలెం, కొత్తకోట మండలం

పహాణీలొస్తే పరేషానే..

- పట్వారీ, పటేల్‌గిరి వస్తే ఎన్నటి కష్టాలే..
- అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారమంటూ కన్నెర్ర
- రెవెన్యూ సంస్కరణలు ఆగిపోయే ప్రమాదం
- కేసీఆర్ ప్రవేశపెట్టిన పోర్టల్‌కే జైకొడుతున్న కర్షకులు
- కుతంత్రాలు పన్నుతున్న కాంగ్రెస్
- ధరణిపై రేవంత్ మాటలకు రైతన్న ఆగ్రహం

వీఆర్‌వోలు రాసిందే రాత, గీసిందే గీత

కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రారంభించకముందు.. పటేల్, పట్వారీ పాతుకుపోయింది.. వీఆర్‌వోల ఇంటి దగ్గరనే హాజీ రికార్డు లు ఉండేవి.. వీఆర్‌వోల ఇంటి చుట్టూ రాత్రి వరకు ప్రజలు తిరగాల్సి వస్తుండే.. పటేల్ పట్వారీ, రెవెన్యూ వ్యవస్థలో అక్రమాలు, అన్యాయా లు, నిలువెత్తు దోపిడి కి ఎంతో మంది బలయ్యారు. దళారులకు డబ్బులు ముట్టించే వారిదే పై చేయిగా ఉండేది. దీంతో సొంత అన్న దమ్ములకు పంచాయితీలు జరిగేది.. పోలీస్ స్టేషన్, కోర్టు, జైళ్ల పాలు అయ్యేవారు. వీఆర్‌వోలు రాసిందే రాత, గీసిందే గీతగా నమోదయ్యేది. ఒక వ్యక్తి వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి పొందాలంటే సవాలక్ష ఇబ్బందులు ఉండేవి. డాక్యుమెంట్ రైటర్ నుంచి ప్రతి ఒక్కరి చేతులు తడపాల్సి వచ్చేది. చేతిలో పాస్‌బుక్ ఉన్నప్పటికీ మరొకరి పేరుతో పాసుబుక్ అక్రమంగా తయారు చేసుకొని బ్యాంకులో లోన్లు కూడా తీసుకునేవారు. ధరణి పోర్టల్ ప్రారంభించిన తర్వాత దోపిడి విధానాలు తగ్గిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసివేసి తిరిగి వీఆర్‌వోలకే మళ్లీ పెత్తనం ఇస్తానన్ని చెప్పున్నది. ప్రశాంతంగా ఉన్న రైతుల కంట్లో పోసే పార్టీకి కాకుండా.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కేసీఆర్ పార్టీ కారు గుర్తుకే మనందరం ఓటేయ్యాలి.

-ఆవుల కేశవులు, వీపనగండ్ల మండలం

రైతుబంధు ఎలా ఇస్తారు..

సీఎం కేసీఆర్ ధరణి తీసుకరావడం వల్ల రైతులు నిశ్చింతగా ఉన్నారు. ధరణి ఉండడం వల్ల మా భూములకు రక్షణగా ఉంది. ఎవరూ ఎలాంటి అవకతవకలు లేకుండా పట్టాదారుకు రక్షణగా ఉంది. గతంలో పట్వారీ వ్యవస్థలో ఒకరి భూములు ఒకరి పేరు మీద ఉండి ఎన్నో ఇబ్బందులకు గురయ్యాం. గ్రామాల్లో ఎన్నో కొట్లాటలు, తగాదాలు ఉండేవి. ధరణి వచ్చినంక ఎవరికీ ఎలాంటి కొట్లాటలు లేకుండా ఉన్నారు. ఎవరైనా రైతు పొలం అమ్మాలనుకుంటే ఆ రైతు వెళ్లి వేలిముద్ర పెడితేనే రిజిస్ట్రేషన్ అవుతుంది. రిజిస్ట్రేషన్ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా సులువుగా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు ధరణిని తొలగిస్తామని చెప్పడం సిగ్గుచేటు. ధరణి తొలగిస్తే రైతుబంధు , రైతు బీమా ఏ విధంగా ఇస్తారు. రైతులు పండించే పంట ఏ విధంగా కొంటారు. కాంగ్రెస్ కానీ పొరపాటున వస్తే రైతుబంధు, రైతు బీమా, పంట కొనుగోలు ఇలాంటివి ఉండవు అని అర్థమవుతుంది. అందుకే రైతులంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండి మరోసారి సీఎం కేసీఆర్ గెలిపించుకొని సంక్షేమ పథకాలన్నీ ఎప్పటిలాగే కొనసాగేటట్లు రైతులంతా అండగా ఉంటాం.

-లక్ష్మణ్ గౌడ్, రైతు పామిరెడ్డిపల్లి, పెద్దమందడి మండలం

కాంగ్రెస్‌కు ఓటేస్తే గోస పడతాం

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ సార్ 24గంటల కరెంట్ ఇవ్వడంతో ఎలాంటి ఇబ్బందులు వస్తలే వు. ఏడాదికి రెండు పంటలు పండించుకుం టున్నాం. కుటుంబ సభ్యులం సుఖంగా బతుకుతున్నాం. తెలంగాణ రాష్ట్రం రాకముందు రా త్రి పగలు రెండు విడుతలుగా కరంట్ ఇచ్చేవారు. తడి అంటక రాత్రి పూట పొలానికి మోటర్లు వేయడానికి పోయేవాళ్లం.. చాలా కష్టాలు పడేవాళ్లం.. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేవు.. నిరంతరం కరెంట్‌తో రాత్రి పూట ఇంటి దగ్గర ఉంటు న్నాం. తెలంగాణను తెచ్చిన కేసీఆర్ సార్‌ను తిరిగి గెలిపిం చు కుంటే రైతులకు అన్ని రకాల మేలు చేస్తాడు..లేదంటే.. సంకల పసి పాపను పెట్టుకొని ఊరంతా వెతికినట్టుంది ఉం టుంది. ఎవరైతే మన కోరిక మేరకు పరి పాలన చేస్తడో వారికి మన ఓటు వేయాలి.. పొర పాటున కాంగ్రెస్ ఓటు వేస్తే చాలా గోస పడతాం. నాకు రైతు బంధు వస్తుంది.. వ్యవసాయానికి ఖర్చులకు ఇబ్బందులు లేవు..నేను కారు గుర్తుకు ఓటేస్తాను.

-చట్టమోని బాలయ్య, వీపనగండ్ల గ్రామం, వనపర్తి

భస్మాసుర హస్తం

- 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్
- 10 హెచ్‌పీ మోటర్లతో సరిపోతదని ఉచిత సలహా
- హస్తం పార్టీ నేతల మాటలపై రైతన్న ఆగ్రహం
- నువ్వొద్దు.. నీ కరెంటొద్దంటూ నినాదాలు
- ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్న ఉమ్మడి జిల్లా కర్షకులు

3 గంటల కరెంట్‌తో రైతులకు ఉరే..

కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు రైతుల కు మూ డు గంటల కరెంట్ సరిపోతది అంటున్నాడు. మూ డు గంటల కరెంట్ ఎట్లా సరి పోతుంది అయనే వ్యవసా యం చేసి చూపించా లి. వ్యవ సాయంపై అవగా హన లేక ఏదేదో మాట్లాడు తున్నారు. కానీ సీఎం కేసీఆర్ సార్‌కు వ్యవసా యంపై ఉన్న అవగాహనతో రాష్ట్రం ఏర్పడిన నాడి నుంచి రైతుల పక్షపా తిగా ఉం టూ రైతులను రాజును చేయాలనే ధ్యేయంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారు. రైతుబంధు, రైతుబీ మా, సాగునీరు, 24 గంట ల ఉచిత కరెంట్ ను ఇస్తూ రైతుల జీవితా ల్లో వెలుగులు నింపారు. 24గం టల ఉచిత కరెంట్‌తో తమ పొలంలో పగటిపూటనే పంటకు నీరు పెట్టుకొని రాత్రివేళ లో కుటుంబ సభ్యులతో కలిసి గుండె లమీద చేయి వేసుకొని నిద్రిస్తు న్నాం. మూడు గంటల కరెంట్ అంటేనే పాత రోజులు గుర్తుకు వస్తే ప్రాణం పోయినట్ల వుతుంది. 24 గంటల కరెం ట్ ఇచ్చే సీఎం కేసీఆర్ సార్ మళ్లీ గెలవాలి. రైతులంతా ఆయనను గెలిపించుకు నేందుకు సిద్ధంగా ఉన్నాం.

-గంగా రైతు, పెద్దగడ, చిన్నంబావి మండలం

ఒక్క మడి కూడా పారదు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ పోయి మూడు గంటల వస్తే పంటలు ఎండి భూములు, దిగుబడులు తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు వ్యవసాయం వదిలేసే పరిస్థితి ఏర్పడుతుంది. సాధారణంగా వ్యవసాయానికి 3, 5 హెచ్‌పీ మోటర్లను వాడుతారు కాంగ్రెస్ వాళ్లు 10 హెచ్‌పీ వాడాలని చెబు తున్నారు. ఈ పెద్ద టర్ కొనాలంటే మోటారు, పంపు సెట్లు, పైపులు, వైర్లు స్టార్టర్లు కలిపి దాదాపు లక్ష రూపాయల భారం రైతులపై పడు తుంది. పెద్ద మోటర్లతో రైతులకు అదనపు భారం పడుతుంది. వీటన్నిటికంటే కాంగ్రెస్‌కు అవకాశం లేకుంటేనే రైతులకు మేలు జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయా నికి 24గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తుడడంతో రైతులు యాసంగి , వానకాలంలో రెండు పంటలు వేసుకొని ఆనందంగా జీవి స్తున్నారు. 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకుంటే మూడు గంటల్లో మూడు ఎకరాలు ఎారుతదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడు తున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములు ఏడారిగా మార డం ఖాయం. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. కాంగ్రెస్ వస్తే రైతులు మళ్లీ మోటర్ల దగ్గర పడిగాపులు తప్పవు. అవగాహన లేని కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పాలన మంచిది. నిరంతరం ఉచిత కరెంట్ ఇచ్చి బీడు భూములను సాగులోకి తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే రైతులు మద్దతు ఉంటుంది.

-చంద్రయ్య, రైతు, జానంపేట, శ్రీరంగాపూర్ మండలం

కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు

కాంగ్రెస్ హయాంలో కరెం ట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. కరెంట్ సరిగ్గా లేక ఏసిన పంట సగం ఎండిపో సగం పండేది. కరెంట్ ఎప్పు డు వస్తుం దోనని పొలాల వద్ద కావలి పడుకునేది. కరెంట్ పోగా రావడంతో స్టార్టర్ పడి పోకుండా కట్టి పుల్ల పెట్టేది. కరెంట్ సరఫరా సరిగ్గాలేక స్టాటర్ న్నా.. మోటరన్నా కాలిపోయేది. మోటరు ఎత్తాల న్నా..దింపాలన్నా కష్టాలే కష్టాలు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే బాగు చేయించేందుకు కన్నమ్మ కష్టాలు. మరమ్మతుకు తీసుకుపోతే పట్టించుకునే నాథుడే లేడు పోతుండే. కేసీఆర్ సర్కార్ వచ్చినంక కరెంట్ కష్టాలు దూరమైనవి. 24 గంటల కరెంట్‌తో బోర్లు మంచిగా నడుస్తున్నాయి. పొలాలకు నీళ్లు పుష్కలంగా అందుతున్నాయి. కరెంట్‌కు కావలి కాసే బాధ తప్పింది. నిరంతర కరెంట్‌తో రైతులకే కాకుండా ఆయా వృత్తుల వారికి కూడా మేలు జరిగింది. సాగుకు 9గంటల కరెంట్ చాలంటూ ప్రకటనలు చేస్తున్న కాంగ్రెస్ వారి మాటలు నమ్మితే మళ్లా అంధకారమే మిగులుతుంది. పక్కన కర్ణాటక రాష్ట్రం రైతుల కరెంట్ కష్టాలు చూస్తున్నాం. కాంగ్రెస్ పాలన వస్తే కరెంట్ గోస తప్పదు. మళ్లీ కే సీఆర్ సర్కారు రావాలి, 24 గంటల కరెంట్ కొనసాగాలి.

- మన్యం నాయక్, రైతు ఎర్రగట్టు తండా

కాంగ్రెస్ కొంప ముంచుతది..

తెలంగాణ వచ్చినంక కరెంట్ సమస్య రాలే. మోటర్లు మంచిగ నడుస్తు న్నయి.లో వోల్టేజీ మరిచి పోయినం. కేసీఆర్ వచ్చినప్పటి నుంచి సేద్యం సాఫ్‌గా నడుస్తుంది. కాంగ్రెస్‌ోళ్ల మాటలకు సోయి లేదు. మూడు గంటల కరంటేం ది..పదా స్వర్గ మోటేంది. వాళ్ల మాటలకు అర్థం లేదు..పర్థం లేదు. కాంగ్రె స్‌తో అంత ఆగమే. అప్పుడు చూసిలే మా.ఆళ్ల మాటలు నమ్మితే మళ్ల తెల్లాళ్లు పాములు... తేళ్లు కరిపిచ్చుకోవాలే. మళ్ల కొత్త సమస్యలు తెచ్చుకోవడం అవసరమా మా కు. తెలంగాణతోనే నీళ్లు వచ్చే. మంచి కరం ట్ వచ్చే. ఇంత ఓట్ల లొల్లి పోతే మళ్ల ఎవడు కనబడడు. ఉన్న దాన్ని ెడగొట్టినోళ్లే ఉది.. ఇది అంటూ పొద్దాడుతుండరు. ఎంత తండ్రానినా ఎవ డు నమ్మడు. మాకు చెడి బతికినట్టుంది. మళ్ల చెడుకతమా. ఆ కాంగ్రె సోడికే. .ఏదేదో వాగుతడు. ఎన్ని చెప్పి న కేసీఆర్ సేద్యాన్ని బాగా చేసిండు.

-వసేరాం, పెద్దతండా,రాజపేట, వనపర్తి మండలం

మూడు గంటల కరెంట్ సరిపోదు

రోజంతా కరెంట్ ఉంటేనే రైతులకు ఎంతో మేలుంటుంది. ఎందుకంటే రైతులు తనకిష్ట మున్న సమయం లో నీరు పారబెట్టుకుం టారు. కేసీఆర్ రాక ముందు కరెంట్ ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో ఎవరి కీ తెలియకుండే. కరెంట్ కో సం కండ్లు కాయలు కాసేట ట్లు ఎదురు చూ సే వాళ్లం. పగలు, రాత్రి తేడా లేకుండా కరెంట్ కోతలుండేవి. రాత్రి పూట నీరు పారబెట్టేందుకు వెళ్లి పాము కాట్లు, కరెంట్ షాక్‌లకు గురయ్యే వాళ్లం. తెలంగా ణ వచ్చాక మాత్రం ఈ పరిస్థితి మారిపోయిం ది. 24 గంటలపాటు కరెంట్ ఉండటం వల్ల రైతులు పంటలను బాగా పండించుకుంటు న్నారు. ఎలాంటి సమస్య లేదు. కానీ, కాంగ్రెస్ మాత్రం మూడు గంటల కరెంట్ చాలు అనడం బాగాలేదు. మూడు గంటల కరెంట్ ఏ మూలకు సరిపోదు. ప్రజలను గోస పెట్టేందుకే కాంగ్రెస్ ఈ మాటలంటున్నది. ఆ పార్టీ పరిపాలన అంతా ఇట్లనే ఉంటది. కాంగ్రెస్ మాటలను ఎవరూ నమ్మరు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలి.

- చిన్నరామయ్య,రంగాపురం, పెబ్బేరు మండలం

రైతులను ఆగం చేసేందుకే ..

రైతులను ఆగం చేసేందుకు కాం గ్రెస్ కుట్ర కు పూనుకున్నది. సీఎం కేసీఆ ర్ పుణ్యమా అంటూ ఇప్పుడు పంటలకు కరెంట్ అందుతున్న ది. 24 గంటల కరెంట్ వల్ల ఎవరికీ ఎప్పుడు వీలైతే అప్పుడు పొలాల కి వెళ్లి రైతులు మోటార్లు ఆన్ చేస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోవ డం లేదు.తాము అధికారం లోకి వస్తే మూడు గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెసో ళ్లు చెప్పడం సరికాదు. అంతేకాకుండా 10 హెచ్‌పీ మోటార్లు పెట్టి నీరు పారించుకో వాలని చెప్పుతున్నరు. అందరూ 10హెచ్‌పీ మోటార్లు కొంటరా? ఒకవేళ కొన్నా అందరూ ఒకేసారి ఆన్‌చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటవా, అన్నీ కాలిపోయి పనులు భంగం అవుతవి. ఇప్పుడు కరెంట్ మం చిగా వస్తుంది. పంటలకు కావాల్సిన నీరు సరిపడా అందుతున్నది. రాత్రి వేళ్లో పంట పొలాలకు నీటిని పారిం చేందుకు కరెంట్ మంచినే అందిస్తున్నారు. నేను చిన్నకారు రైతును. నాకున్న నాలుగు ఎకరాల పొలంలో మంచి కరెంట్, నీటి సరఫరా మంచినే ఉన్నది. పనిచేసేటోళ్లను భంగం కలిగించవద్దని కాంగ్రెస్ నాయకులకు చెబుతున్నా..

- సంగన మోని రాములు, బుసిరెడ్డిపల్లి గ్రామం, పాన్‌గల్ మండలం